విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

బాధితులకు త్వరగా న్యాయం జరగాలి - మంత్రి సురేష్

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : ఎస్.సి, ఎస్.టి. అత్యాచార నిరోధక చట్టం కింద నమోదైన కేసులలో బాధితులకు త్వరగా సంపూర్ణ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ చెప్పారు. జిల్లా ఎస్.సి, ఎస్.టి. విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సమావేశం మంగళవారం జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ అధ్యక్షతన ప్రకాశం భవనంలోని కాన్ఫరెన్స్ హాలులో జరిగింది. ఈ సమావేశంలో మంత్రి సురేష్‌తో పాటు ఎస్.పి మలికా గర్గ్, జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు, మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్, ట్రైనీ కలెక్టర్ శౌర్య మన్ పటేల్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

తొలుత గత సమావేశంలో తీర్మానించిన అంశాలు, వాటిపై తీసుకున్న చర్యల వివరాలను జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మా నాయక్ సభ్యులందరికీ వివరించారు. ఈ సమావేశంలో సభ్యులు ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మంత్రి సురేష్, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం ఈ సమావేశంలో చర్చించిన అంశాలను తీసుకున్న నిర్ణయాలను మంత్రి సురేష్ మీడియాకు వివరించారు. ఎస్.సి., ఎస్.టి. లపై జరిగిన దాడులలో ఈ చట్టం కింద దోషులపై సాంకేతికంగా, సాక్ష్యాల పరంగా ఎలాంటి లోపాలు లేకుండా కేసులు నమోదు చేసి శిక్ష పడేలా జిల్లా యంత్రాంగం చర్యలు. తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ కేసులలో దర్యాప్తును వేగవంతం చేయడం వల్ల మూడోవంతు కేసులలో దోషులకు శిక్ష పడినట్లు తెలిపారు. బాధితులకు చట్ట ప్రకారం దక్కాల్సిన ఆర్థిక ప్రయోజనం కూడా ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు.

ఈ చట్టం కింద నమోదైన కేసులు, వాటి దర్యాప్తు స్థితి, దోషులకు శిక్ష, బాధితులకు పరిహారం చెల్లింపు వంటి వివరాలన్నీ ప్రజలకు తెలిసేలా ప్రత్యేక మొబైల్ యాప్ ను కూడా అందుబాటులోకి తేవాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలోనే తొలిసారిగా ప్రకాశం జిల్లాలో ఇలాంటి సేవలు త్వరలోనే అందుబాటులోకి రానున్నా యని చెప్పారు. ఈ కేసుల దర్యాప్తును వివిధ స్థాయిలలో పూర్తి చేయడానికి ఎస్.ఎల్.ఏ. గడువును కూడా నిర్దేశించాలని ఈ సమావేశంలో ఏకాభిప్రాయానికి వచ్చినట్లు మంత్రి వెల్లడించారు. దర్యాప్తు ప్రక్రియ మొత్తం పారదర్శకంగా నిర్వహిస్తూ వాటి పురోగతిని ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

సంక్షేమ పథకాలను, సేవలను ప్రజలకు అందించడంలో పారదర్శకత, జవాబుదారీతనానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు మంత్రి చెప్పారు. కృష్ణా బోర్డు త్రిసభ్య కమిటీ తీసుకున్న నిర్ణయం మేరకు నాగార్జున సాగర్ నుంచి తాగు అవసరాల కోసం విడుదల చేస్తున్న నీటిని కేవలం అందునిమిత్తమే వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించామన్నారు. రైతులు కూడా వర్షాధారిత పంటలను మాత్రమే ఈ ఖరీఫ్ లో సాగు చేయాలని ఆయన సూచించారు. ఈ నెలాఖరుకు వెలిగొండ ప్రాజెక్ట్ రెండవ సొరంగం పనులు పూర్తి చేసేలా చూస్తామన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎస్.సి., ఎస్.టి.ల భూములకు సంబంధించిన కేసులు గత ఆరు నెలలుగా గణనీయంగా తగ్గాయన్నారు. ఈ కేసుల పరిష్కారానికి ఆర్.డి.ఓ.లు, డి.ఎస్.పి.లు ప్రతి నెలా సమన్వయ సమావేశాలు నిర్వహించాలని ఆదేశించామన్నారు. 20 ఏళ్ల క్రితం మంజూరు చేసిన అసైన్డ్ భూములకు శాశ్వత పట్టాలు జారీ చేయడానికి పరిశీలన ప్రక్రియ 90 శాతం పూర్తయినట్లు చెప్పారు. ఈ భూములను ఆన్లైన్ చేసేటప్పుడు అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించామన్నారు. ఎస్.సి., ఎస్.టి.ల శ్మశాన భూములు ఆక్రమణలకు గురికాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. రెవెన్యూ సంబంధిత ఫిర్యాదులు వచ్చినప్పుడు వాటిని పరిష్కరించే విషయంలో ఏ విధంగా వ్యవహరించాలో స్టేషన్ హౌస్ ఆఫీసర్లకు త్వరలోనే ప్రత్యేక అవగాహనా కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

ప్రతి నెలా అన్ని మండలాలలో పౌర హక్కుల దినం నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ ఏడాది మే, జూన్, జులై నెలలలో 37 అట్రాసిటీ కేసులు నమోదయ్యాయన్నారు. బాధితు లకు రూ.1,08,50,000 లు పరిహారం అందించా నున్నారు. ఎస్.పి. మట్లాడుతూ అట్రాసిటీ కేసుల దర్యాప్తు విషయంలో రెవెన్యూ, పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నట్లు చెప్పారు. చార్జ్ షీటు దాఖలులో ఎలాంటి లోపాలు లేకుండా పబ్లిక్ ప్రాసిక్యూటర్ సహకారం తీసుకుంటున్నామన్నారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూస్తున్నామని ఎస్.పి. తెలిపారు. ఈ విషయంలో విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యులు కూడా పోలీసు అధికారులకు సహకరించాలని ఆమె కోరారు. 2021, 2022, 2023 లో ఇప్పటి వరకు 278 కేసులు నమోదు అయ్యాయని, వీటిలో 1400 కేసులను పోలీసులు పరిష్కరించారని ఆమె తెలిపారు.

సభ్యులు పొట్లూరి లక్ష్మయ్య, బొమ్మతోటి రమణమ్మ, పెరిక జయరావు, పందేటి నాగరాజు, గూడూరి వినోద్ కుమార్ మాట్లాడుతూ ఎస్.సి., ఎస్.టి.లకు శ్మశానాలుగా కేటాయించిన ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నాయని చెప్పారు.

నకిలీ డాక్యుమెంట్లతో వీటిని ఆక్రమించుకుంటున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కలెక్టర్, ఎస్.పి. ని వారు కోరారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన వ్యవసాయ భూములను అగ్రవర్ణాల వారు నకిలీ డాక్యుమెంట్లు చూపుతూ కబ్జా చేస్తున్నారని, ఇలాంటి కేసులను పరిష్కరించేలా రెవెన్యూ అధికారులు మరింత దృష్టి సారించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. శ్రీమతి ఆర్. శ్రీలత, ఒంగోలు, కనిగిరి ఆర్.డి.ఓ.లు విశ్వేశ్వరరావు, అజయ్ కుమార్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జగన్నాధరావు, పంచాయతీ రాజ్ ఎస్.ఈ. కొండయ్య, జిల్లా మత్స్య శాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా సైనిక సంక్షేమ అధికారి రజనీ కుమారి, డి.ఎస్.పి.లు, తహశీల్దార్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీలకు కంభం విద్యార్థులు

విశాలాంధ్ర-కంభం : రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీలకు కంభం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.మాల్యాద్రి, పీడి ఎస్.సుబ్రహ్మణ్యం తెలిపారు. అండర్-17 విభాగంలో ఎస్.శామ్యూల్ వై.ఇస్రాయిల్ ఎంపిక కాగా, అండర్-19 ఫుట్ బాల్ పోటీలకు షేక్.రిజ్వాన్ ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ మరియు ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందించారు.

కార్పొరేట్ తరహాలో ఉచిత వైద్యం

విశాలాంధ్ర-పెద్దారవీడు : ప్రతి పేదవాడికి అవసరమైన వైద్యాన్ని కార్పొరేట్ తరహాలో ఉచితంగా అందించాలన్న లక్ష్యంతోనే ప్రభుత్వం పనిచేస్తోందని పెద్దారవీడు మండల అభివృద్ధి అధికారి రాజ్ కుమార్ నాయక్ తెలిపారు. మండలంలోని బద్వీడు చేర్లోపల్లి నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని జిల్లా స్పెషల్ ఆఫీసర్ డ్వామా పిడి శీనారెడ్డి మంగళవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ గతంలో మాదిరిగా ఏ ఒక్కరూ పెద్ద వైద్యానికి ఇబ్బందులు పడకూడదనేదే సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆలోచనగా పేర్కొన్నారు. ఈ మెడికల్ క్యాంపుల ద్వారా ఏడు రకాల పరీక్షలు, 172 రకాల మందులు ఉచితంగా అందిస్తున్నామని వివరించారు. ఈ పరీక్షలు ప్రైవేటు ఆస్పత్రిలో చేయించుకుంటే కనీసం రూ.2 వేలు ఖర్చు అవుతుందని చెప్పారు. కంటి సంబంధిత వ్యాధులకు కూడా అక్కడికక్కడే సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారులు, సర్పంచి ఆకుమల శ్రీనివాసరెడ్డి, సర్పంచి కంచర్ల సుబ్బయ్య, డిప్యూటీ తహశీల్దార్ రాజేష్ కుమార్, ఏపీవో సాంబశివరావు, టీఏ రాణి, పంచాయతీ సెక్రెటరీ బాలకోటయ్య, వి.యలమంద, వీఆర్వో వెంగళరెడ్డి, గ్రామ నాయకులు మూల అల్లురెడ్డి మరియు వైద్యాధికారి గ్రామ నాయకులు సచివాలయ కన్వీనర్ బొచ్చు వెంకటేశ్వర్ రెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షులు మాదుగుల వెంకటేశ్వర్ రెడ్డి, గ్రామ నాయకులు కేశయ్య, సోషల్ మీడియా కన్వీనర్ లక్ష్మీ రెడ్డి, నాగార్జున రెడ్డి కొండయ్య, శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది, వాలంటరీలు పాల్గొన్నారు.

విద్యార్థులకు కిట్స్ పంపిణీ

విశాలాంధ్ర-పెద్దదోర్నాల: ప్రభుత్వం అందించిన వంట పాత్రలు క్రీడా సామాగ్రిని ఉపయోగించుకొని విద్యార్థులకు నాణ్యమైన భోజనం మరియు ఆటల పట్ల ఆసక్తిని కల్పించాలని మండల పరిషత్ అధ్యక్షురాలు గుమ్మ పద్మజాయల్లేష్ తెలిపారు. మంగళవారం స్థానిక మండల విద్యా వనరుల కేంద్రం నందు, పాఠశాలలకు, ప్రభుత్వం అందించిన వంట పాత్రలను, మరియు క్రీడా సామాగ్రిని ఎంపీపీ చేతుల మీదుగా ప్రధానోపాధ్యాయులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీపీ గుమ్మా పద్మజాయల్లేష్,, మండల విద్యాశాఖ అధికారి బి మస్తాన్ నాయక్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పార్టీ మండల అధ్యక్షులు గంటా రమణారెడ్డి, రామచంద్ర కోట ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యా యులు మోహంత నాయక్ , వైసీపీ నాయకులు గుమ్మ ఎల్లేష్, ఉపాధ్యాయులు వెంకటయ్య , మందగిరి వర్ధన్‌లు పాల్గొన్నారు.

నిశ్చితార్థ వేడుకలలో వైసీపీ నేతలు

విశాలాంధ్ర-పామూరు : పట్టణ వైసీపీ నాయకులు షేక్ భారాషరీఫ్ కుమార్తె నిశ్చితార్థ వేడుకలు సోమవారం రాత్రి వైభవముగా జరిగాయి. ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్‌రెడ్డి దంప తులు, వైసీపీ మండల యువజన అధ్యక్షులు, పట్టణ ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, బూత్ కమిటీ అధ్యక్షులు గట్ల భాస్కర్ రెడ్డి, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు జొన్నలగడ్డ గోవిందయ్య, మండల సచివాలయ కన్వీనర్ షైక్ ఖాదర్ భాషా తదితర వైసీపీ నేతలు నిశ్చితార్థ వేడుకలులో పాల్గొని వధూవరులను ఆశీర్వాదించారు.

నరసింహ స్వామి గుడిలో పూజలు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండల కేంద్రమైన పెద్ద దోర్నాలలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో మండలంలోని పలు గ్రామాలలో పలు దేవాలయాలు పలు చర్చిలలో, దేవాలయాలలో చంద్రబాబు విడుదల కావాలని ప్రత్యేక పూజ కార్యక్రమాలను మండల టీడీపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దోర్నాల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, బట్టు సుధాకర్ రెడ్డి, దేసు.నాగేంద్రబాబు, నాకెళ్ళ సత్యనారాయణ, ఈదర మల్లయ్య, దొడ్డ శేషాద్రి, కంచర్ల చెన్నయ్య గౌడ్, షేక్ రఫీ, పఠాన్. ఖన్, జంగిలి పిచ్చయ్య, బొల్లా.బాలకృష్ణారెడ్డి రమణారెడ్డి,, నరసింహారావు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నా మట్టి - నా దేశం

విశాలాంధ్ర-పామూరు : ప్రభుత్వం చేపట్టిన నా మట్టి నా దేశం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆజాద్ కి అమృత్ మహోత్సవాలలో భాగముగా మంగళవారం స్థానిక మండల ప్రజా పరిషత్ ఆవరణలో కలశాల యాత్ర కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీలకతీతంగా కలశాల యాత్రలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో వి శ్రీనివాసులు, సర్పంచ్ అల్లూరి రాగమ్మ, వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, వైసీపీ మండల యువజన అధ్యక్షులు, పట్టణ ఉపసర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్, వైసీపీ పట్టణ అధ్యక్షులు షేక్ చాంద్ బాషా (సెంట్రింగ్ బుజ్జి) మండల కోఆప్షన్ సభ్యులు షేక్ కాజా నాయక్ రసూల్, గట్ల విజయభాస్కర్ రెడ్డి, షేక్ ఖాదర్ బాషా, ఎంపీటీసీ అబ్దుల్ పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

మాజీ ఎమ్మెల్యే ఉడుముల

విశాలాంధ్ర-కొనకనమిట్ల : జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని కంభం మాజీ ఎమ్మెల్యే కుడుముల శ్రీనివాసులురెడ్డి కోరారు. మంగళవారం మండలములోని సిద్ధవరం గ్రామ సచివాలయం వద్ద జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. గొట్లగట్టు వైద్యాధికారి బి పృద్విరాజ్ పర్యవేక్షణలో జరిగిన ఈ వైద్య శిబిరంలో ఒంగోలు రిమ్స్ వైద్యులు గైనకాలజిస్ట్ హైందవి జనరల్ సర్జన్ జాన్ రీఛార్డ్ కొనకనమిట్ల వైద్యాధికారి ఎస్పీ బాలయ్యలు 473 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. 42 రెండు మందికి ఈసీజీ బీపీ షుగరు వంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎం మురళీకృష్ణ వైకాపా మండల కన్వీనర్ ఎం శంకర్ రెడ్డి మండల సచివాలయ కన్వీనర్ సూరవరపు పెద్ద వెంకటరెడ్డి సర్పంచి మరియమ్మ ఎంపీటీసీ మీరావలి సీహెచ్ఓలు హెల్త్ సూపర్వైజర్లు ఫార్మసిస్టు ఆరోగ్య ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ కేసుల్లో రిలీఫ్ చెల్లింపునకు 50 కోట్లు విడుదల చేయాలి

మంత్రి ఆదిమూలపు సురేష్‌ను కోరిన దళిత నేత నీలం నాగేంద్ర

విశాలాంధ్ర-ఒంగోలు : ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కేసుల్లో బాధితులకు రిలీఫ్ మంజూరు చేసేందుకు తక్షణమే 50 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలని పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ ను దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు కోరారు. మంగళవారం ఒంగోలు వచ్చిన మంత్రి సురేష్‌ను నీలం నాగేంద్రతో పాటు దళిత సంఘాల ఐక్యవేదిక జాతీయ నాయకులు చప్పిడి వెంగళరావు, మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ, మాల మహానాడు ప్రకాశం జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, దళిత నేత తానికొండ ఆనంద్‌లో కలిశారు. ఈ సందర్భంగా నాగేంద్ర మాట్లాడుతూ, పాలన సౌలభ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం 26 జిల్లాలను ఏర్పాటు చేసినప్పటికీ, అధికార యంత్రాంగం పనితీరులో ప్రజలకు సంతృప్తి లేదన్నారు. ప్రత్యేకించి ఎస్సీ ఎస్టీ కులాల ప్రజలకు సంబంధించిన సమస్యల పరిష్కారంలో తీవ్ర జాప్యం జరుగుతుందన్నారు. 90 రోజుల్లో మంజూరు కావలసిన రిలీఫ్, రెండు మూడేళ్లయినా బాధితులకు అందడం లేదన్నారు. హత్య బలవన్మరణం కేసుల్లో బాధితులకు అడిషనల్ రిలీఫ్ కింద వ్యవసాయ భూమిని ఇంటి స్థలాన్ని మంజూరు చేయాల్సి ఉండగా, ఒక్క కేసులో కూడా పొలం, స్థలం ఇచ్చిన దాఖలా లేదన్నారు. ఉద్యోగాలు, రిలీఫ్ ఇవ్వటానికే అడ్డంకులు సృష్టించేందుకు అధికారులు పోటీ పడుతున్నారన్నారు. అడిషనల్ రిలీఫ్ కింద ప్రతి బాధ్యత కుటుంబానికి వ్యవసాయ భూమిని ఇంటి స్థలాన్ని మంజూరు చేయించేలా రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయాలన్నారు. గడిచిన సంవత్సర కాలంగా ఎస్సీ ఎస్టీ మంత్లీ స్పెషల్ పెన్షన్ బిల్లులు పెట్టలేదన్నారు. రేప్ కేసుల్లో మెడికల్ రిపోర్టులు తెప్పించి, బాధిత మహిళలకు ఉద్యోగాలు రిలీఫ్ ఇవ్వాలన్నారు. అనంతరం మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైయస్ జగన్ తో మాట్లాడి, 50 కోట్ల రూపాయలు నిధుల్ని తక్షణమే రిలీజ్ చేయిస్తానని హామీ ఇచ్చారు. ఎస్సీ ఎస్టీ కేసుల్లో రిలీఫ్ మరియు పునరావాస చర్యలు సక్రమంగా త్వరితగతిన అమలయ్యేలా ప్రత్యేక కార్యక్రమం తీసుకుంటామన్నారు.

డిగ్రీ 4వ సెమిస్టర్ లో "శ్రీసాధన" అద్భుత ఫలితాలు

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం మంగళవారం ఉదయం విడుదల చేసిన డిగ్రీ 4వ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో స్థానిక శ్రీసాధన డిగ్రీ కళాశాల విద్యార్థులు 91 శాతం సగటు ఉత్తీర్ణతతో అద్భుత ఫలితాలు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ డా॥ కప్పగంతుల మధుసూదన్ తెలిపారు. బి.యు.స్సీ బి. జడ్. సీ విభాగంలో యేర్వ సాయికుమార్ రెడ్డి 1000 మార్కులకు 870 సాధించి 87 శాతం మార్కులతో బి.ఎ.స్సీ యమ్.పి.సి. యస్ విభాగంలో సయ్యద్ తస్లీమా నసిన్ 900లకు 842.. బి.యస్సీ యమ్.యస్.సి.యస్ విభాగంలో తంగిరాల వెంకట నాగమణి 900లకు గాను 817 మార్కులు, బి.యు.స్సీ యం.పి.సి విభాగంలో గోగు శివ 900 లకు గాను 783 మార్కులు సాధించారని ప్రిన్సిపల్ మధుసూదన్ తెలిపారు. అదే విధంగా బి.కామ్ కంప్యూటర్ విభాగంలో ఉడుముల వీరభద్రారెడ్డి 800 లకు 662 మార్కులు సాధించగా, బి.కామ్ జనరల్ విభాగంలో మున్నంగి ప్రవీణ్ 700 లకు 614, గణితంలో 16 మంది ఫిజిక్స్ లో ఇద్దరు చొప్పున శతశాతం మార్కులు సాధించగా 70 మంది 90 శాతంపైన మార్కులు సాధించారని డా॥ కప్పగంతుల మధుసూదన్ వివరించారు. ఉన్నత ఫలితాలు సాధించిన విద్యార్థులను సెక్రటరీ & కరస్పాండెంట్ డి. రాజగోపాల్ రెడ్డి, డైరెక్టర్లు వి.ఆర్.కె ప్రసాద్, ఎం.వి కృష్ణారెడ్డి, డా? వెన్నా కృష్ణారెడ్డి, జి.యల్ రమేష్ బాబులతోపాటు వైస్ ప్రిన్సిపల్ పి. శ్రీధర్ కుమార్, ప్లేస్ మెంట్సెల్, సాక్, అకడమిక్ కో-ఆర్డినేటర్లు కె.పవన్ కుమార్, డా.ఎం. శేషుకుమార్, డా౹ఎ పి. రామకృష్ణప్రసాద్, సిబ్బంది అభినందించారు.

నా భూమిని నాకు ఇప్పించండి మహాప్రభో

కంది పంటను అక్రమంగా దున్నుతున్న ట్రాక్టర్

విశాలాంధ్ర-ముండ్లమూరు : వృద్ధాప్యంలో జీవనం సాగిస్తున్న దండు సుబ్బమ్మ తన భూమి తనకు ఇప్పించాలంటూ తహసిల్దార్ కార్యాలయం వద్ద బోరున విలపించింది. వివరాలలోకి వెళితే ముండ్ల మూరు మండలంలోని పులిపాడు రెవిన్యూ పరిధి లో బృందావనం గ్రామ సమీపంలో గల సర్వే నెంబర్151-4 లోగల1 ఎకరా 50 సెంట్లు భూమి దండు అంజిరెడ్డి తండ్రి యానాదిరెడ్డి పేరు మీద ఉంది. సర్వేనెంబర్ 167- 1లో1 ఎకరా 66 సెంట్లు భూమి దండు రామాంజనే యులు తండ్రి అంజిరెడ్డి పేరు మీద ఉంది ఈ రెండు సర్వే నెంబర్ల మీద ఉన్న భూమి ప్రభుత్వ భూమి, ఈ భూమిలో కంది పంట సాగు చేశారు. అయితే దర్శి గ్రామానికి చెందిన ఎరమల శ్రీనివాస్‌రెడ్డి తండ్రి రామిరెడ్డి అను అతను దౌర్జన్యంగా ట్రాక్టర్ తో కంది పంటను దున్నేశాడు. దీంతో తమ పొలాన్ని ఎందుకు దున్నుతున్నావు అని ఆపే ప్రయత్నం చేసిన భూమి యజమానుల పైకి ట్రాక్టర్లు పోనిస్తూ భయభ్రాంతులకు గురిచేసాడని వారు వాపోయారు. ఈ విషయాన్ని రెవెన్యూ అధికారు లకు తెలియజేశారు. రెవెన్యూ అధికారులు పట్టించు కోకపోవడంతో జిల్లా కలెక్టర్ కార్యాల యంలో జరుగుతున్న స్పందనలో అర్జీ అందజేశారు. స్పందించిన జిల్లా కలెక్టర్ కార్యాలయం వారు ముండ్లమూరు పోలీసులను కలవాలని సూచించారు. దీంతో దండు సుబ్బమ్మ ముళ్ళ మూరు పోలీసులను కలువగా పోలీసు వారు రెవెన్యూ అధికారులు కలవాలని సూచించారు. రెవెన్యూ అధికారులు పట్టించుకోలేదని ఆమె వాపోయింది. నా పెద్ద కుమారుడు చనిపోయాడని, నా భర్త అనారోగ్యంతో మంచాన ఉన్నాడని, నా వయసు 80 సంవత్సరాలు పైన ఉందని నేను ఆఫీసు చుట్టూ తిరగలేక పోతున్నానని నాకు న్యాయం చేయాలని అధికారులను దండు సుబ్బమ్మ వేడుకుంటుంది.

మిరప పంటలలో తామర పురుగులు (త్రిప్స్) దాడిని తిప్పికొట్టే ఉత్పత్తులను ఉపయోగించండి

గోద్రెజ్ ఆగ్రోవెట్

విశాలాంధ్ర-ఒంగోలు : గత సంవత్సరం భారతదేశంలోని దక్షిణాది రాష్ట్రాలలో 50-80% మిరప పంటలను ప్రభావితం చేసినది తామర పురుగు (త్రిప్స్). రసం పీల్చే కీటకాల్లో అతి ముఖ్యమైన గ్రూప్ లలో ఈ త్రిప్స్ ఒకటి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మరియు కర్ణాటకలోని మిర్చి రైతులకు సంభావ్య ముప్పుగా ఇది కొనసాగుతోంది. ప్రపంచ మిర్చి ఉత్పత్తిలో భారతదేశం దాదాపు 36% వాటాను కలిగి ఉన్నందున, త్రిప్ పై సమర్థవంతంగా పనిచేసే ఉత్పత్తులను వాడడం ద్వారా పంటను తెగుళ్లు మరియు కీటకాల నుండి రక్షించడం చాలా ముఖ్యం.ఈ త్రిప్‌లు ప్రధానంగా ఆకుల దిగువ భాగం మరియు పువ్వుల వంటి పునరుత్పత్తి భాగాలు వద్ద ఎక్కువగా కనిపిస్తుంటాయి. మిర్చి పంటను అన్ని రకాల నేలల్లో మరియు వివిధ వాతావరణ పరిస్థితులలో సాగు చేస్తున్నందున, రైతులు తమ పంటల సమర్థవంతమైన నిర్వహణ కోసం పంటకు సంబంధించి వివిధ దశలో త్రిప్స్ యొక్క సంభవం మరియు వాటి సంఖ్యను పర్యవేక్షించడం తప్పనిసరి" అని గోద్రెజ్ అగ్రోవెట్ లిమిటెడ్., క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్,సిఇఒ. రాజవేలు ఎన్‌కె అన్నారు. ఆయన వెల్లడించే దాని ప్రకారం, మొక్క ఉపరితలాన్ని త్రిప్స్ తినివేస్తాయి మరియు మిరప మొక్క భాగాల నుండి కణ రసాన్ని పీలుస్తాయి. దీని ఫలితంగా పువ్వులు ఎండిపోవడం మరియు వాడిపోవడం వల్ల పంట దిగుబడి తగ్గుతుంది, రైతులు త్రిప్స్ ను పూర్తి గా ఎదుర్కొనేందుకు సహాయపడే ఉత్పత్తిని సరిగ్గా ఉపయోగించడం చాలా ముఖ్యం. మొదటి పిచికారీగా గ్రేసియాతో ప్రారంభించటం చేయాలి. అది రైతులు ఆరోగ్యకరమైన పంటను పొందడంలో సహాయపడుతుంది.అందువల్ల, మంచి దిగుబడి కోసం పురుగుమందుల యొక్క న్యాయబద్ధమైన ఉపయోగంపై మేము రైతులకు అవగాహన కల్పిస్తూనే ఉన్నాము "అని శ్రీ రాజవేలు తెలిపారు.

ప్రకృతి సాగుతో కూరగాయల సాగు- ఆరోగ్యం బాగు

ప్రకృతి సాగు గార్డెన్‌ను పరిశీలిస్తున్న ఏవో

విశాలాంధ్ర-తాళ్లూరు : ప్రకృతి సాగు ద్వారా కూరగాయలు సాగు చేసినట్లయితే ఆరోగ్యం బాగుపడుతుందని మండల వ్యవసాయ అధికారి బి ప్రసాదరావు అన్నారు. మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో క్షేత్ర పర్యటన సందర్భంగా మంగళవారం గ్రామానికి చెందిన గూడ శ్రీనివాసరెడ్డి అనే రైతు ప్రకృతి సాగు ద్వారా పంటలు సాగు చేస్తున్న వైనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూరగాయలు, ఆకుకూరలు, దుంప జాతి కూరగాయలు, తీగజాతి కూరగాయలు, ఒకే పొలంలో వివిధ ప్రదేశాలలో సాగు చేస్తూ, కాలాన్ని బట్టి కాపుకు వచ్చి వాటి ద్వారా ఆరోగ్యంతో పాటు ఆదాయం కూడా పెరుగుతుందని ఆయన అన్నారు. గ్రామానికి చెందిన గూడ శ్రీనివాస్ రెడ్డి తన అర ఎకరం పొలంలో ప్రకృతి సాగుతో గత మూడు సంవత్సరాల నుండి 100% పంటలు పండిస్తూ ఆదర్శంగా నిలిచారని, ఆయనలాగా ప్రకృతి సాగు చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ప్రకృతి సాగు ద్వారా కూరగాయల గార్డెన్ ప్రారంభించే వారు 9121147667 ఫోన్ నెంబర్‌కు సంప్రదించాలని ప్రకృతి సాగు మండల ఇన్‌ఛార్జ్ పి నరసింహులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సుష్మ, రైతు శ్రీనివాసరెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగునకు మూడు చక్రాల సైకిల్ పంపిణీ

విశాలాంధ్ర-కురిచేడు : కురిచేడులో ఈ నెల మూడవ తేదీన దరిశి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పర్యటనకు వచ్చిన సందర్భముగా స్థానిక బోయపాలానికి చెందిన దివ్యాంగుడు బొనిగల నరసయ్య తనకు మూడు చక్రాల సైకిల్ కావాలని మాజీ ఎమ్మెల్యేను కోరగా అందుకు సంబంధించిన మాజీ ఎమ్మెల్యే మంగళవారం స్థానిక వైఎస్ఆర్ కార్యకర్తల ద్వారా బోనీ గల నర్సయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ నుసం వెంకటనాగిరెడ్డి, ఎంపీటీసీ బొల్లం వెంకట నరసయ్య, మెరువ పిచ్చిరెడ్డి, అంకె కృష్ణ, అంకె శ్రీను, కవులూరి నరసింహులు, వార్డు నెంబర్ తదితరులు పాల్గొన్నారు.

అమమతి పొందిన పనులను వెంటనే ప్రారంభించాలి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో అమమతి పొందిన పనులను వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సంక్షేమ, అభివృద్ధి. కార్యక్రమాలపై మండల స్థాయి అధికారులతో కలెక్టరేట్ నుండి ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మంజూరైన అన్ని పనులు ప్రారంభించి త్వరిత గతిన పూర్తి చేయాలని ఆయన చెప్పారు. ఎం.పి.డి.ఓ.లు ఈ విషయంపై సమీక్షించాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది బయోమెట్రిక్ హాజరు ఉదయం, సాయంత్రం కచ్చితంగా వేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సేవలకు సంబంధించిన నగదులు ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి జమ చేయాలని చెప్పారు. సచివాలయాల సర్వీసులను పెంచాలన్నారు. జగనన్న ఇళ్ల నిర్మాణాలు వేగంగా పూర్తయ్యేలా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. నిర్దేశించిన లక్ష్యాలను నిర్దిష్ట సమయంలో కచ్చితంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నిర్మాణాలలో పురోగతి స్పష్టంగా కనిపించాలన్నారు. ప్రభుత్వ భవనాల నిర్మాణాల పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. జలజీవన్ మిషన్ పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. అదే విధంగా ఉపాధి హామీ, వైద్య ఆరోగ్య శాఖ, జగనన్న స్వచ్ఛ సంకల్పం, అగ్రికల్చర్, హార్టీకల్చర్, పశు సంవర్ధక శాఖ, జగనన్న పాల వెల్లువ, తదితర అంశాలపైనా కలెక్టర్ సమీక్షించారు. వీటిలో మరింత పురోగతి వచ్చేలా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఓ. వెంకటేశ్వర్లు, డి.పి.ఓ. నారాయణ రెడ్డి, హౌసింగ్ పి.డి. పేరయ్య ఆర్.డబ్ల్యు.ఎస్. ఎస్.ఈ. మర్దస్ అలీ, పంచాయతీరాజ్ ఎస్.ఈ. కొండయ్య, జి.ఎస్.డబ్ల్యు.ఎస్. అధికారిణి ఉషారాణి, తదితర అధికారులు పాల్గొన్నారు.

శ్యామలకు ఏపీ జీఈఎఫ్ ఘన నివాళి

విశాలాంధ్ర-ఒంగోలు : చీమకుర్తి మండలం గొనుగుంట్ల గ్రామ సచివాలయంలో ఉమెన్ ప్రొటెక్షన్ సెక్రెటరీ (మహిళా పోలీస్)గా పని చేయు చున్న మర్రిపూడి శ్యామలా సోమవారం రాత్రి బ్రెయిన్ స్ట్రోక్‌తో మరణించారు. దీంతో శ్యామల పార్థివ దేహాన్ని స్వగ్రామమైన బి నిడమానూరు తరలించగా బి నిడమానూరు తరలించగా ఏపీ జి ఈ ఎఫ్ నాయకులు, గ్రామ/వార్డు సచివాలయం యూనియన్ ప్రకాశం జిల్లా తరఫున నివాళి అర్పించడం జరిగినది.వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేసి ఎల్లవేళలా మీకు ఏపీ జి ఈ ఎఫ్ అండగా ఉంటుందని జిల్లా చైర్మన్ ఎండ్లూరి చిట్టిబాబు ధైర్యపరిచారు.ఈ కార్య క్రమం లో గ్రామ సచివాలయం ఉద్యోగుల సంఘం అసోసియటెడ్ జిల్లా అధ్యక్షులు కొలకలూరి ప్రభాకర్, జనరల్ సెక్రటరీ భరత్,మరియు మహిళా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మానసిక వికలాంగులకు ఆస్తిలో సమానహక్కులు

జడ్జి దేవేంద్రరెడ్డి

విశాలాంధ్ర-గిద్దలూరు : సమాజంలోని మానసిక వికలాంగులకు ఆస్తిలో సమాన హక్కులు ఉంటాయని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవేంద్రరెడ్డి అన్నారు. ప్రపంచ మానసిక వికలాంగుల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని రాచర్ల రోడ్ లో ఉన్న ఆది ఆంధ్ర మానసిక ప్రత్యేక పాఠశాల నందు మంగళవారం న్యాయవిజ్ఞాన సదస్సును మండల న్యాయ సేవాధికార సంస్థ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బి. దేవేంద్రారెడ్డి పాల్గొన్నారు. మానసిక వికలాంగులకు కూడా ఆస్తిలో సమాన హక్కులు ఉన్నాయని తెలిపారు. వాళ్లకు కావలసిన మందుల గురించి అడిగి తెలుసుకున్నారు. వీళ్ళను చిన్నపిల్లల లాగా జాగ్రత్తగా చూసుకోవాలని, పాఠశాల పరిసర ప్రాంతాలు చాలా పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ డి.సీతారామయ్య, జిల్లా వి ఆర్.ఓ ల అధ్యక్షులు వై.పి.రంగయ్య, న్యాయవాదులు యస్.వి.నాగేంద్ర బాబు,కె.రవి ప్రకాష్ బాబు, ఎం.పిచ్చయ్య, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి. మధుసూధనరావు, పాఠశాల ప్రిన్సిపల్ ఇ.గోపాల్ రెడ్డి, విఆర్ఓ రామలింగయ్యలు పాల్గొన్నారు.

ప్రధాన మంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్

విశాలాంధ్ర-గిద్దలూరు : ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ నాయబ్ రసూల్ సూచించారు. మండలంలోని కృష్ణంశెట్టి పల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో ప్రధాన్ మంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.గ్రామీణ ప్రాంతాల్లోని గర్భిణీ స్త్రీలకు చాలా ప్రయోజకరంగా మారిందని ప్రభుత్వ నియమ నిబంధనలను అనుసరించి ప్రతినెల తొమ్మిదో తారీఖున గర్భిణీ స్త్రీలకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని,ఇందులో అన్ని రకాల రక్త పరీక్షలు బీపీ పరీక్షలు, హిమోగ్లోబిను పరీక్షలు, షుగర్ లెవెల్,జనరల్ స్క్రీనింగ్ వంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను కూడా ఉచితంగా అందించబడుతుందని, గర్భిణీలకు పిల్లలు పుట్టేంతవరకు వారి యోగ క్షేమాలన్నీ ఈ పథకం ద్వారా చూసుకుంటారని తెలియజేశారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

మా జీతాలు ఎప్పుడు ఇస్తారు సార్

విశాలాంధ్ర-తర్లుపాడు : ఏ ప్రభుత్వ హయాంలో ఉపాధ్యాయులకు జీతాలు, పెన్షన్లు ఆపిన సందర్భాలు లేవని, కానీ ప్రస్తుత ప్రభుత్వం హయాంలోనే ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు సకాలంలో జీతాలు చెల్లించిన దాఖలు లేవని ఎస్టియు రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షుడు కే ఎర్రయ్య ఆవేదన వ్యక్తం చేశారు. సెప్టెంబర్ మాసం నెలకు సంబంధించిన జీతాలు నేటికీ చెల్లించకపోవడంతో వారు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. మంగళవారం సాయంత్రం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో తర్లుపాడు మండల ఎస్ టీ యూ శాఖ 2023 వ సంవత్సరసభ్యత నమోదు కార్యక్రమం పై సమావేశం కస్సెట్టి వెంకట జగన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎస్టీ రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షులు కే ఎర్రయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు సెప్టెంబర్ నెల జీతాలు వెంటనే చెల్లించాలని ఎస్టియు తర్లుపాడు మండల శాఖ ఆధ్వర్యంలో 2023 సంవత్సరం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఉపాధ్యాయులకు పని భారం తగ్గించి విద్యాభివృద్ధికి దోహదపడే విధంగా ప్రభుత్వం వారికి సహకరించాలన్నారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలులోకి తేవాలన్నారు. మొబైల్ యాప్‌లను తొలగించి విద్యార్థులకు ఉపాధ్యాయులు స్వేచ్ఛగా విద్యను బోధించే విధంగా పరిస్థితులు కల్పించాలని కోరారు. 2002లో కర్ణాటక, ఒరిస్సా రాష్ట్రాలలో డీఎస్సీ, హిందీ పండిట్లుగా ట్రైనింగ్ పొందిన వారికి కూడా పాత పెన్షన్ విధానం వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జడ్‌పీహెచ్‌ఎస్ తర్లుపాడు, మీర్జా పేట, తాడివారిపల్లె, నాగెళ్ళముడుపు చెన్నారెడ్డి పల్లె, తుమ్మలచెరువు కలుజువ్వలపాడు, పోతలపాడు హైస్కూల్లతో పాటు మిగతా ప్రైమరీ పాఠశాలలలోని సుమారు 135 మంది ఉపాధ్యాయులచే యూనియన్ సభ్యత్వం నమోదు చేయడమైనది. ఈ కార్యక్రమంలో ఎస్టియు తర్లు పాడు మండల శాఖ ప్రధాన కార్యదర్శి కశ్శెట్టి జగన్ బాబు, సంఘ నాయకులు షేక్ మౌలాలి ,ఆర్ తిరుపతిరావు, వి శ్రీనివాసరావు, హనుమంతరావు, బొప్పరాజు శ్రీనివాసరావు షేక్ నజీర్ అహ్మద్, బి రాజా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు స్వయం ఉపాధి చేసుకునేలా ప్రోత్సహించాలి

ఏసీ సుధాకర్

విశాలాంధ్ర-మార్కాపురం : స్వయం సహాయక సంఘాల మహిళలు స్వయం ఉపాధి చేసుకునేలా వారిని ప్రోత్సహించాలని డిఆర్‌డిఎ వైయస్సార్ క్రాంతి పదం మార్కాపురం క్లస్టర్ ఏరియా కోఆర్డినేటర్ సుధాకర్ కోరారు. పట్టణంలోని కాలనీలో గల డ్వాక్రా బజార్ లో మంగళవారం మార్కాపురం, తర్లుపాడు మండలాలలోని డిఆర్‌డిఎ వైయస్సార్ క్రాంతి పదం సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్వాక్రా సంఘాల మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయాలని కోరారు. డ్వాక్రా మహిళలకు రుణాలు మంజూరు చేయించి వారికి స్వయం ఉపాధి పై అవగాహన కల్పించాలని కోరారు. ప్రతి నెల డిఆర్డిఏ ద్వారా ప్రభుత్వం అందించే పథకాలలో ప్రతి గ్రామ సంఘం నుండి 100% ప్రోగ్రెస్ ఉండేలా చూసుకోవాలని కోరారు. స్వయం సహాయక సంఘాలు మొబైల్ బుక్ కీపింగ్ లో ప్రతి గ్రామంలో ఏ గ్రేడ్ లో ఉండే విధంగా పనిచేయాలని కోరారు. ప్రతి సంఘ సభ్యురాలికి సంఘ ఆర్థిక లావాదేవీలపై పూర్తి అవగాహన కల్పించాలని కోరారు. ప్రతి గ్రామ సంఘంలోని సంఘాలలో స్త్రీ నిధి రికవరీ ప్రతి నెల 100% ఉండేలా సిబ్బంది పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఏపీఎం రమేష్ బాబు, తర్లపాడు ఏపీఎం డి. పిచ్చయ్య, జిల్లా ఎపిఎం శ్రీనివాసరావు, స్త్రీ నిధి మేనేజర్ సులోచన, ఎల్పి నాగభూషణం, అకౌంటెంట్ నాగమణి, సీసీలు మనోకుమారి, స్వామి, వివోఏలు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో అందరికీ వైద్యం

విశాలాంధ్ర-తాళ్లూరు : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో గ్రామీణ ప్రజలందరికీ ఆరోగ్య రక్షణ కల్పించ బడుతుందని ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని వెలుగు వారి పాలెం గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం గ్రామ సర్పంచ్ అధ్యక్షతన ఏర్పాటైన సభలో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలందరికీ సంపూర్ణ ఆరోగ్యాన్ని కల్పించాలనే ఉద్దేశంతో ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైసిపి నాయకులు బ్రహ్మారెడ్డి, ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, ఎంఈఓ జి సుబ్బయ్య, గంగవరం వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ బి రత్నం ,వైద్యులు డాక్టర్ మౌనిక ,మల్కాపురం సర్పంచ్ ఎస్.కె కాలేశావలి, బొద్ది కూరపాడు ఉపసర్పంచ్ పులి ప్రసాద్ రెడ్డి, జే సి ఎస్ కన్వీనర్ యాడిక శ్రీనివాసరెడ్డి, వైసీపీ నాయకులు ఎర్రా రెడ్డి, సుబ్బారెడ్డి, గ్రామ వైసిపి నాయకులు, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

ఎంపీపీ భర్త గుమ్మ పద్మజ యల్లేష్‌ను సన్మానిస్తున్న యాదవ సంఘం నాయకులు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : పేదరికంలో ఉన్న యాదవ కుటుంబాలకు ఆర్థిక ప్రోత్సాహాన్ని కల్పించి, దేశంలోని విద్య, వైద్య, పారిశ్రామిక, రాజకీయ రంగాలలో యాదవులు ముందుండే విధంగా వారికి భరోసాగా నిలబడుతుందని ఏపీ ఉద్య అధ్యక్షులు గుమ్మా యల్లేష్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాదులో జరిగిన రంగం సమావేశంలో మాట్లాడుతూ ఉద్య యొక్క ముఖ్య ఉద్దేశం పేదరికంలో ఉన్న యాదవ కుటుంబాలకు ఆర్థిక ప్రోత్సాహాన్ని కల్పించి, దేశంలోని విద్య, వైద్య, పారిశ్రామిక, రాజకీయ రంగాలలో యాద ఓవులు ముందుండే విధంగా వారికి భరోసాగా నిలబడుతుందని తెలియజేయడం జరిగింది. అంతేకాకుండా దేశంలోని యాదవులు అందరూ ఈ ఉద్యకు సహకరించి ఉద్య యొక్క ఆశయాలను ముందుకు తీసుకొని వెళ్ళి వివిధ రకాల సేవా కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. అంతేకాకుండా దేశంలోని యాదవులు అందరూ ఈ ఉద్యకు సహకరించి ఉద్య యొక్క ఆశయాలను ముందుకు తీసుకొని వెళ్ళి వివిధ రకాల సేవాకార్యక్రమాలను నిర్వహించాలని కోరారు.

జగనన్న సురక్ష పథకం సద్వినియోగం చేసుకోవాలి ఐటీడీఏ పీవో బి రవీంద్రారెడ్డి

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : జగనన్న ఆరోగ్య సురక్ష పథకమును ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఐటీడీఏ పీవో బి రవీందర్ రెడ్డి తెలిపారు. మండలంలోని పెద్ద బొమ్మలాపురం గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్యసురక్ష మెడికల్ క్యాంపును ఐటిడి ఏపీ రవీంద్రారెడ్డి మాజీ జెడ్పిటిసి అమ్మిరెడ్డి రామిరెడ్డి, ఎంపీడీవో నాసర్ రెడ్డి, ఎంపీటీసీలు, కిక్కురి విజయలక్ష్మి, పొందుగుల నాగలక్ష్మిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ డబ్బులు లేని కారణంగా వైద్యం చేయించుకునే విషయంలో ఎవరూ ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో సీఎం జగన్మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారన్నారు. ఆర్థోపెటిక్ గుండె సంబంధ వ్యాధులు డయాలసిస్ సాధారణ వైద్య సేవల డాక్టర్లతో మాట్లాడి మెడికల్ క్యాంపుకు వచ్చిన ప్రజలకు అవసరమైన వైద్యాన్ని అందించాలని సూచించారు. దోర్నాల మండలం లోని పెద్ద బొమ్మలాపురం గ్రామం నందు జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా ఐటీడీఏ గౌరవ ప్రాజెక్టు అధికారి డాక్టర్ బి రవీంద్రారెడ్డి పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాసర్ రెడ్డి,మరియు మాజీ ఎంపీపీ అమ్మిరెడ్డి రామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు మోహన్ రావు,సంధ్య రాణి సాంకేతిక సహాయకులు లాల అహ్మద్ సచివాలయం సిబ్బంది. చింతల డాక్టర్ యాగ్నిక్, కొర్రపోలు వైద్యాధికారి శంకర్ రెడ్డి, డాక్టర్ సాయి ప్రశాంతి, లక్ష్మీనారాయణ, ఆరోగ్య మిత్రులు రాంబాబు, భరత్ భూషణ్,ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జగన్ రెడ్డి అక్రమ కేసులకు భయపడేది లేదు

మాజీ ఎమ్మెల్యే ఉగ్ర

విశాలాంధ్ర-కనిగిరి : ఓటమి భయంతోనే సీఎం జగన్మోహన్ రెడ్డి వ్యవస్థల్ని అడ్డుపెట్టుకుని చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులతో రాజకీయ కక్ష సాధిస్తున్నారని కనిగిరి నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి అన్నారు. మంగళవారం అమరావతి గ్రౌండ్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్, ఇన్నర్ రింగ్ రోడ్, ఫైబర్ గ్రిడ్ అంటూ ఒక దాని తర్వాత మరోకేసులు పెడుతున్నారు. టీడీపీ హయాంలో రూ.6 లక్షల కోట్ల అవినీతి జరిగిందంటూ సీఎం జగన్ సహా వైసీపీ నేతలంతా అన్నారని, కానీ అధికారంలోకి వచ్చి నాలుగేళ్లయినా రూ.60 అవినీతిని కూడా నిరూపించ లేకపోయారన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ ఏర్పాటు చేశారని, కానీ జగన్ రాజకీయకక్షతోనే దాన్ని నిర్వీర్యం చేసి యువతకు ఉపాధి లేకుండా లేకుండా చేశారాన్నారు.ఈ కేసు రిమాండ్ రిపోర్ట్ పేజీ నెం-16లో ఒక పేరాలో రూ.145.37 కోట్లని, మరో పేరాలో రూ.279 కోట్లు అని, పేజీ నెం-21 లో అసలు ఈ సొమ్ముంతా ఎటుపోయిందో, ఎవరి ఖాతాల్లోకి వెళ్లిందో తెలియదని సీఐడీ చెప్పిందన్నారు. డబ్బు ఎంతో తెలియకుండా, ఎవరి ఖాతాల్లోకి వెళ్లిందో తేలకుండా, చంద్రబాబు తప్పు చేశాడని ఎలా అంటారని ప్రశ్నించారు.

ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదు, ప్రజా క్షేత్రంలో తేల్చుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో టౌన్ అధ్యక్షుడు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు నంబుల వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు రాచమల్ల శ్రీనివాసరెడ్డి,పిచ్చాల శ్రీనివాసులురెడ్డి, షేక్ ఫిరోజ్, జిల్లా మైనార్టీ సెల్ నాయకులు గుడిపాటి ఖాదర్, షేక్ అహ్మద్, ఒంగోలు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి తమ్మనేని వెంకటరెడ్డి, బ్రహ్మంగౌడ్, పాలూరి సత్యం, ఏనుగు శ్రీనివాస్, పచవ రమణయ్య, నారపురెడ్డి వెంకటరెడ్డి, చింతలపూడి తిరుపాలు,చిరంజీవి, నాగిరెడ్డి, జాన్సన్, బారాయి మామ్, ఈదర రవికుమార్, ఆర్ వి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో ఏపీలో నెంబర్ వన్

విశాలాంధ్ర-తాళ్లూరు : సంక్షేమ పథకాల అమలులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భారత దేశంలోనే నెంబర్ వన్ స్థానాన్ని పొందిందని దర్శి శాసనసభ్యులు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. మండలంలోని లక్కవరం గ్రామంలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయంత్రం ఐదు గంటల సమయంలో గ్రామానికి ప్రవేశించిన డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ ప్రజలు డప్పు వాయిద్యాలతో, పూలు చల్లుతూ గ్రామంలోనికి అపూర్వ స్వాగతం పలికారు. తదుపరి మొదట ఎస్సీ కాలనీలో చర్చి నందు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం గడపగడపకు తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు అవుతున్న తీరును తెలుసుకుంటూ ప్రజలకు వాటి గురించి వివరించారు. నవరత్నాలు అమలు పరుస్తూ ఎన్ని అడ్డంకులు వచ్చినా వాటిని 100% అమలు పరుస్తున్న ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జడ్పిటిసి మారం వెంకటరెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఐ వెంకటేశ్వర రెడ్డి, మంచాల ప్రియాంక నాగార్జున రెడ్డి, మండల వైసీపీ కన్వీనర్ తూము వెంకట సుబ్బారెడ్డి, సొసైటీ అధ్యక్షులు యాడిక యల్లమందారెడ్డి, సర్పంచులు సుబ్బారావు, వలి ,ఉప సర్పంచ్ పులి ప్రసాద్ రెడ్డి, పాల్గొన్నారు.

మసీదులో ప్రత్యేక ప్రార్ధనలు చేసిన టీడీపీ ఇన్‌ఛార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు గారు

విశాలాంధ్ర-పెద్దారవీడు : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా పెద్దారవీడు మండలం దేవరాజు గట్టు గ్రామంలోనీ మసీదులో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ప్రత్యేక పార్ధనలు నిర్వహించారు. కార్యక్రమంలో పెద్దారవీడు మండల పార్టీ అధ్యక్షులు మెట్టు శ్రీనివాస్ రెడ్డి, గొట్టం శ్రీనివాస్ రెడ్డి, గుమ్మ గంగ రాజు, జడ్డ రవి, షేక్. మాబు, లింగాల అబ్రహం, ఇండ్ల రామ కృష్ణ రెడ్డి, దండ వెంకటేశ్వర రెడ్డి, గోడాపు సత్యం, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అందరూ ఆరోగ్యంగా ఉండటమే జగనన్న లక్ష్యం

విశాలాంధ్ర-టంగుటూరు : అందరూ ఆరోగ్యం గా ఉండటమే జగనన్న లక్ష్యం వైసీపీ నియోజక వర్గ ఇన్‌ఛార్జి అశోక్ బాబు అన్నారు. మంగళ వారం మండలం లోనని ఎం నిడమలూరు హైస్కూలులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్య క్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు వాకా బాలకృష్ణరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ ఎంద్రపాటి గోపి, డిప్యూటీ కలెక్టర్ నారాధముని, జిల్లా మెడికల్ ఆఫీసర్, బిజెపి కొండెపి నియోజకవర్గం సోషల్ మీడియా ఇన్‌ఛార్జి కవి మధురశ్రీ, అంగన్వాడీ సీడీపీఓ మల్లీశ్వరి, సూపర్ వైజర్ సత్యవతి, టంగు టూరు ప్రభుత్వ డాక్టర్ బాలాజీఅశోక్, కొణిజేడు ప్రభుత్వ డాక్టర్ అత్తింటి దివ్యశ్రీ, రిమ్స్ డాక్టర్స్ విజయయేంద్ర, స్పెషలిస్ట్ డాక్టర్ సుప్రియ, హాస్పిటల్ సిబ్బంది, సీనియర్ ఏఎన్ఎం శాయాదేవి, అంగన్వాడీ సిబ్బంది నిర్మల, కృష్ణ వేణి, శారద, సంక్రాంతి, సుబ్బలక్ష్మి, శోభా, గ్రామ వలంటీర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పేదలకు ఉచిత వైద్యం జగనన్నతోనే సాధ్యం

సిబ్బందితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని హాజీపురం పంచాయితీ నందు జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ పాల్గొని వైద్యులు ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్ర మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో ఏ ఒక్క పేదవాడు ఇబ్బందులు పడకూడదని లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్ ఆరోగ్య రక్ష కార్యక్రమాన్ని రూపొందించారని అన్నారు. అలానే సీఎం జగన్మోహన్ రెడ్డి ఇంటి వద్ద వైద్యం అందించాలని జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాయం సావిత్రి,మాజీ ఎంపీపీ గాయం బలరామి రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ యక్కంటి శ్రీనివాసులురెడ్డి,సర్పంచ్ భవనం కృష్ణారెడ్డి,సర్పంచ్ సాని కొమ్ము మధుసూదన్ రెడ్డి, ఆదినారాయణరెడ్డి తిమ్మారెడ్డిపల్లి వైసీపీ ఇన్చార్జ్ కస్తాల బాలాజీ,వైస్ ఎంపీపీ శోభ,మండల మహిళా అధ్యక్షురాలు కస్తాల బేబీ, తాహసీల్దార్ ఎస్.హరిబాబు, ఎంపీడీవో జీవీ కృష్ణారావు, వైద్య సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

బెట్టింగుల జోలికి వెళితే కఠిన చర్యలు

ఎస్సై డి రామకృష్ణ

విశాలాంధ్ర-దర్శి : యువకులను భ్రమపెడుతూ అధిక మొత్తంలో డబ్బు సంపాదించవచ్చని ఆశలు రేకెత్తించేలా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తూ అమాయకులను మోసం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని దర్శి ఎస్సై డి రామకృష్ణ అన్నారు. ఐ.సి.సి క్రికెట్ ప్రపంచ కప్ 2023 నేపథ్యంలో మండలంలో పోలీస్ నిఘా బలపరచి విస్తృతంగా తనిఖీలు చేయటం జరుగుతుందని, బెట్టింగ్ అంటూ పట్టుపడితే కఠిన చర్యలు తీసుకుంటానని యస్ఐ డి రామకృష్ణ అన్నారు.

అనాథాశ్రమానికి నిత్యావసర సరుకుల పంపిణీ

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : ఒంగోలులోని బొమ్మరిల్లు అనాథా శ్రమానికి మండలం లోని ఉప్పు గుండూరు గ్రామానికి చెందిన జ్యోతుల అనిల్, గౌరీ దంపతులు రూ.10 వేలు విలువైన నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. తమ కుమార్తె హాసిని జన్మదినం సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టారు. అక్కడి చిన్నారులతో పాటు పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. తోడ్పాటు అందించిన దాతలను నిర్వాహకులు అభినందించారు. అనిల్ ఉప్పు గుండూరులో చికెన్షిష్ దుకాణం నిర్వహిస్తున్నాడు.

దివ్యాంగులకు ఉచితంగా బస్సు పాసులు పంపిణీ

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి గూగుల్ కంప్యూటర్ ఆవరణలో శ్రీ సాయి కృష్ణ దివ్యాంగుల సంక్షేమ కార్యాలయంలో మంగళవారం దివ్యాంగులకు మూడు సంవత్సరాల రాయితీ బస్సు పాసులను సంస్థ అధ్యక్షుడు దోసపాటి నరసయ్య అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు సంస్థ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు చేస్తున్నామని, ఏదైనా సమస్యలు ఉన్న అర్హత కలిగిన దివ్యాంగులు తమను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ రెడ్డి సంధ్య, కనిగిరి మండల దివ్యంగుల అధ్యక్షుడు పావులూరు వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఇండ్ల వెంకటరమణయ్య, శ్రీధర సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

డయాలసిస్ కేంద్రాన్ని పరిశీలన

చైర్మన్ అబ్దుల్ గఫార్

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి కమ్యూనిటీ వైద్యశాలలో డయాలసిస్ కేంద్రంను కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ బుధవారం పరిశీలించారు. డయాలసిస్ రోగులకు వైద్యాధికారులు వైద్యం సకాలంలో అందిస్తున్నారా..? లేదా..? అని రోగులను అడిగి తెలుసుకుంటున్నారు. డయాలసిస్ కేంద్రంలోని రోగులకు సమయపాలన పాటిస్తూ సకాలంలో రోగులకు వైద్యం అందించాలని వైద్య వైద్యాధికారులకు సూచించారు.

నేడు జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర-టంగుటూరు : టంగుటూరు మండలంలోని కాకుటూరి వారి పాలెం గ్రామం నందు జడ్పీ హై స్కూల్ నందు జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందని మండల అభివృద్ధి అధికారి పి రత్న జ్యోతి తెలిపారు. కావున ఈ గ్రామస్తులు అ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఉపాధ్యాయుడి ఫోర్జరీ సంతకాలపై డిప్యూటీ డిఈఓ విచారణ

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు: చదలవాడ గ్రామపంచాయతీ పరిధిలోని కేసినేనివారిపాలెం మండల పరిషత్ పాఠశాలలో గతంలో ఉపాధ్యాయుడిగా పనిచేసిన రాచగొర్ల వెంకట్రావు ఫోర్జరీ సంతకాలకు పాల్పడ్డారని పొదిలి మండలం కంబాలపాడుకు చెందిన యన్నం వెంకటేశ్వర రెడ్డి లోకాయుక్తను ఆశ్రయించడంతో మంగళవారం డిప్యూటీ డిఈఓ అనిత రోజ్ రాణి నాగులుప్పలపాడులో విచారణ చేపట్టారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉపాధ్యాయుడు వెంకట్రావు గతంలో పనిచేసిన కేసినేని వారి పాలెం పాఠశాలలోని రికార్డులను డిప్యూటీ డీఈవో పరిశీలించారు.మండల విద్యావనరుల కేంద్రంలోని రికార్డులను సైతం ఆమె పరిశీలించి అవసరమైన రికార్డులను తన వెంట తీసుకెళ్లారు. ఆమె వెంట ఎంఈఓలు రవి, ఇవి రమణయ్య ఉన్నారు.

ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి

విశాలాంధ్ర-బేస్తవారిపేట : ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని ఎస్సై బి. నరసింహారావు సూచించారు. స్థానిక ఒంగోలు రోడ్డులో మంగళవారం వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు భద్రతా నియ మాలు పాటించి ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు.

పేదలకు ఆరోగ్య సురక్ష

ఎంపీపీ గంగసాని, యాదాల

విశాలాంధ్ర-పామూరు : పేదలకు మెరుగైన వైద్యాన్ని అందించడం కోసం ప్రభుత్వం జగనన్న సురక్ష పథకమును ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నదని ఎంపీపీ గంగసాని లక్ష్మి హుస్సేన్‌రెడ్డి, యువనేత పట్టణ ఉపసర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్‌లు అన్నారు. మంగళవారం స్థానిక మండల ప్రజా పరిషత్ ఆవరణలో నాలుగో సచివాలయం పరిధిలోని ప్రజల కోసం కోసం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును సర్పంచ్ అల్లూరి రాగమ్మ ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన నేతలు మాట్లాడుతూ పేదలకు జగనన్న ఆరోగ్య వరమని, ప్రతి ఒక్కరు సద్వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో వి శ్రీనివాసులు, తహసిల్దార్ ఆవుల సురేష్, ఈఓఆర్డి శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి వి. బ్రహ్మానందరెడ్డి, వైసిపి మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, వైసిపి పట్టణ అధ్యక్షులు షేక్ చాంద్ బాషా (సెంట్రింగ్ బుజ్జి), ఎంపీటీసీ అబ్దుల్, గట్ల విజయభాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.